క్లుప్తంగా

ప్రతిభా పురస్కారానికి దరఖాస్తు చేసుకోవాలి

ఖానాపూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో అధిక జీపీఏ సాధించిన విద్యార్థులు ప్రతిభా పురస్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని పురస్కార దాత, పాత ఎల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వాల్గొట్ కిషన్ తెలిపారు. బుధవారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. పురస్కారానికి ఎంపికైన వారికి నగదుతో పాటు విద్యాదర్శిని అందించి సన్మానం చేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగినవారు ఈనెల 25లోగా 94417 28535 నెంబర్‌కు వివరాలను పంపాలని సూచించారు.

నేడు ఎస్సీ మోర్చా మహా సమ్మేళనం

భైంసాటౌన్: నిర్మల్‌లో గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించే ఎస్సీ మోర్చా పార్లమెంట్ మహా సమ్మేళనానికి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తరలిరావాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎస్ఎస్ జిన్నింగ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పి గంగాధర్, అసెంబ్లీ కన్వీనర్ సాయినాథ్, ఎమ్మార్పీఎస్ నాయకులు తుకారాం, నందకుమార్, సాయిచంద్ తదితరులు ఉన్నారు.

ఆలయంలో శిఖర ప్రతిష్ఠాపన


పాల్గొన్న భక్తులు

తానూరు: మండలంలోని ఎల్వి గ్రామంలో బుధవారం సాయిబాబా ఆలయ శిఖర ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించారు. ఆవరణలో వేదపండితులు మంత్రోచ్ఛరణల నడుమ హోమం చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

కుభీర్: మండల కేంద్రంలోని బజార్‌గల్లీలో ఇటీవల నిర్మించిన ఆలయంలో బుధవారం పోచమ్మతల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా హోమం, అష్టదిక్పాలకుల పూజ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ మందిరాన్ని భక్తులు చందాలు పోగు చేసి నిర్మించారు. కార్యక్రమంలో వ్యాపారులు ఆర్.సంతోష్, ఆర్.బాలాజీ, నారాయణ, నిఖిల్, బి.రాజు, పి.పిరాజీ, పూజారులు ప్రమోద్, రాజు, సతీశ్ ఉన్నారు.

శ్మశానవాటిక స్థలం కబ్జాపై కాలనీవాసుల ఆందోళన


ఆందోళన చేస్తున్న కాలనీవాసులు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని గొల్లపేట్‌కాలనీలో బీసీ శ్మశానవాటిక స్థలం కొందరు భూస్వాములు కబ్జా చేశారని బుధవారం శ్మశానవాటిక వద్ద కాలనీవాసులు ఆందోళన చేపట్టారు. ఏళ్లుగా ఉన్న శ్మశానవాటిక అభివృద్ధికి 2017లో అప్పటి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నిధులు మంజూరు చేశారన్నారు. కానీ కొందరు భూస్వాములు దొంగ పట్టాలు సృష్టించి రాత్రికి రాత్రి శిలాఫలాకలు ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణ సీఐ అనిల్ వెళ్లి కాలనీవాసులను సముదాయించడంతో వారు ఆందోళన విరమించారు. అనంతరం కాలనీవాసులు ఎస్పీ జానకీ షర్మిలకు వినతిపత్రం అందజేశారు.

ఎంపీడీవో పర్యటన

భైంసారూరల్: గ్రామాల్లో మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ ప్రజలు పరిశుభ్రత పాటించేలా చూడాలని ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పేండ్‌పెల్లి, ఎగ్గాం గ్రామాల్లో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ ట్రాక్టర్‌కు అందించాలని సూచించారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా నీటిని అందించాలని పేర్కొన్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి

లోకేశ్వరం: ఉపాధిహామీ కూలీలకు పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీవో సోలమాన్‌రాజ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నర్సరీల్లో 90 శాతం మొక్కలను సంరక్షించాలన్నారు. ఎండల తీవ్రత కారణంగా గ్రామాల్లో ఉపాధి కూలీలు పనులు పూర్తి చేసుకొని ఉదయం 10 గంటల్లోగా ఇళ్లకు వెళ్లేలా చూడాలని పేర్కొన్నారు. ఏపీవో జగన్నాథ్, ఈసీ అనిల్, కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా మే డే వేడుకలు

- వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం


భైంసాలో మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి హరిత


ఖానాపూర్‌లో జగన్నాథ్ చౌరస్తా వద్ద సీపీఐ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ తీస్తున్న కార్మికులు


లక్ష్మణచాందలో జెండా ఆవిష్కరణలో నాయకులు


లోకేశ్వరం: పుస్పూర్‌లో..


నిర్మల్‌లో కార్మికుడిని సన్మానిస్తున్న చైర్మన్ ఈశ్వర్


కుంటాలలో..


భైంసాలో నినాదాలు చేస్తున్న నాయకులు


కడెంలో సీపీఐ(ఎంఎల్)నాయకుల ఆధ్వర్యంలో..


ముధోల్‌లో..

భైంసాటౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోసం పోరాడుతామని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.హరిత పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఐబీ వద్ద కార్మిక దినోత్సవం పురస్కరించుకుని మే డే జెండా ఎగురవేశారు. ఏఐకేఎంఎస్ నాయకులు దీనాజీ, విఠల్, ముత్తన్న, ప్రసాద్, ఎల్లన్న, పాషా, పోతన్న, గంగాధర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో సీపీఐఎంఎల్ మాస్‌లైన్, సీపీఎం, సీపీఐ, సీపీఐఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో బుధవారం మే డే వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన ఆయా కార్యక్రమాల్లో నంది రామయ్య, ఎల్ఆర్ ఉపాలి, నాగెల్లి నర్సయ్య, సునారికారి రాజేశ్, జక్కుల రాజన్న, లక్ష్మి, శేఖర్, గంగాధర్, సురేశ్, అంకుశ్‌రావు, ఎల్లయ్య, శంకర్, రాజన్న, రవి, రాజలింగం, రమేశ్ తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలకేంద్రంతోపాటు వడ్యాల్‌లో బుధవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. లక్ష్మణచాందలో జరిగిన మే డే వేడుకల్లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు లలిత పాల్గొని జెండా ఆవిష్కరించారు. శారద, రత్నమాల, ప్రేమల, విజయ, వనిత తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని పుస్పూర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ఎర్రజెండా ఆవిష్కరించారు. సీపీఎం మండల కార్యదర్శి తిమ్మాపురం ముత్తన్న, బుల్లోల ప్రసాద్, నిమ్మ రాజన్న, అశోక్, రాములు జీవన్, రాములు, దత్తులు ఉన్నారు.

భైంసా: భైంసాలోని బస్టాండ్ ఏరియాలో బీడీ కాంగార్ యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కానోళ్ల సందేశ్ ఎర్రజెండా ఎగురవేశారు. ముత్యం, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: కార్మికుల హక్కులను హరిస్తున్న మోదీ ఫాసిస్టు పాలనను తిప్పి కొట్టాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డీఎస్ మార్ట్ నుండి భగత్‌సింగ్ భవన్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి మే డే జెండా ఆవిష్కరించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.బక్కన్న, కోశాధికారి ఎండీ గఫూర్, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కె.లక్ష్మి, గంగామణి, కిషన్, సాయన్న, ఎల్లయ్య, శ్యాంరావు, రాజేందర్, రాజు, చిన్నయ్య, మురళి పాల్గొన్నారు.

హక్కుల సాధనకు కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా మాజీ అధ్యక్షురాలు బి.సుజాత అన్నారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. పశువుద్దీన్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు శైలజ, మెడికల్ రిప్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రాజశేఖర్, ప్రసాద్, ఆశ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, రామలక్ష్మి, భారతి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నవీన్, కార్మిక సంఘం నిర్మల్‌రూరల్ మండలాధ్యక్షుడు గంగారం తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: ఐక్యంగా ఉంటేనే కార్మికుల సమస్యల పరిష్కారం అవుతాయని ఆశవర్కర్ల సంఘం మండలాధ్యక్షురాలు ఇంద్రమాల పేర్కొన్నారు. కుంటాలలో సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. మమత, లక్ష్మి, సంతోష, విజయ, దేవకి, లక్ష్మి, గంగామణి, సుజాత, అనురాధ పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: కార్మికులు దేశానికి వెన్నెముక లాంటి వారని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మిక సంఘం నాయకులు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్మికులను సత్కరించారు. కౌన్సిలర్లు, కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కడెం: మండల కేంద్రంతోపాటు నవాబ్‌పేట్, అంబారిపేట్, పాండ్వపూర్, ధర్మాజీపేట్ తదితర గ్రామాల్లో మే డే వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేశ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తిరుపతి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రమేశ్ ఉన్నారు.

ముధోల్: మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు. ఆ పార్టీ మండల కమిటీ నాయకులు గంధం లింగన్న జెండా ఆవిష్కరించారు. రతన్, రవి, బాబాసాహెబ్ ఉన్నారు.

ప్రారంభమైన వేసవి శిక్షణ

భైంసాటౌన్: పట్టణంలోని శ్రీ వివేకానంద ఆవాసంలో బుధవారం వేసవి శిక్షణ శిబిరాన్ని ఆర్ఎస్ఎస్ సంఘచాలక్ సాదుల కృష్ణదాస్, డా.విజయానంద్, సరికొండ దామోదర్ ప్రారంభించారు. వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థులకు యోగా, ఆసనాలు, మానసిక చైతన్యం, వేదగణితం, స్పోకెన్ ఇంగ్లిష్, తదితర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆవాసం ప్రముఖ్ లింగారెడ్డి తెలిపారు. ఈనెల 10 వరకు కొనసాగే శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు ఆవాసంలో సంప్రదించాలని సూచించారు.

బీఆర్ఎస్‌కు పలువురి రాజీనామా

నిర్మల్‌టౌన్: జిల్లాకు చెందిన పలువురు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు బుధవారం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఇందులో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పాకాల రాంచందర్ ఉన్నారు. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

మద్యం పట్టివేత

కుభీర్: మండలంలోని పల్సి గ్రామంలో బుధవారం బెల్ట్‌షాపును తనిఖీ చేసి రూ.5096 విలువైన మద్యం పట్టుకున్నట్లు ఎస్సై పి.రవీందర్ ఓ ప్రకటనలో తెలిపారు. పక్కా సమాచారంతో తనిఖీ చేసి బెల్టుషాపు నిర్వాహకుడు అక్మ సాయినాథ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఇద్దరిపై కేసు

కడెం: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చట్ట రీత్య కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి కడెం ప్రాజెక్ట్ వద్ద మద్యం సేవిస్తూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. బహిరంగ మద్యపానం గొడవలు జరిగి నేరాలకు దారి తీస్తుందని.. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై సూచించారు.

చలివేంద్రం ప్రారంభం

ఖానాపూర్: మండలంలోని సత్తనపల్లిలో బుధవారం చలివేంద్రాన్ని ఎంపీపీ మోహిద్, మున్సిపల్ చైర్మన్ సత్యం ప్రారంభించారు. గ్రామానికే చెందిన గుగ్లావత్ ఇబ్రంనాయక్ తన తల్లిదండ్రులు చాంప్లీబాయి-మంగ్యానాయక్‌తోపాటు సోదరులు సీతారాం, కనీరాంల స్మారకార్థం చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దయానంద్, దామెర బక్కన్న, గుమ్ముల రమేశ్, గంగారెడ్డి, దేవన్న, రమేశ్, విజయ్ తదితరులు ఉన్నారు.

గెలిపిస్తే.. ప్రజల గొంతుకనవుతా

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ


నిర్మల్‌లోని కూరగాయల మార్కెట్లో ఓటు అభ్యర్థిస్తున్న ఎంపి అభ్యర్థి సుగుణ


సోన్ : కండువా కప్పుతున్న శ్రీహరిరావు


కడెం: లింగాపూర్‌లో ప్రచారం చేస్తున్న నేతలు

నిర్మల్‌చైన్‌గేట్: ఆదిలాబాద్ ఎంపీగా గెలిపిస్తే ప్రజల గొంతుకనవుతానని కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, నిర్మల్ కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కూరగాయల మార్కెట్‌లో చిరువ్యాపారులను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆమె మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, పట్టణ అధ్యక్షులు నాందేడపు చిన్ను, గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ అప్పాల గణేశ్ చక్రవర్తి, ఏఎంసీ చైర్మన్ రమణ, కౌన్సిలర్లు అన్వర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సోన్: మండలంలోని లోకల్‌వెల్మల్, సిద్దులకుంట గ్రామాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, శ్రీహరిరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పని ప్రదేశాల వద్దకు వెళ్లి ఉపాధి కూలీలతో మాట్లాడారు. మండల అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాజనర్సింహారెడ్డి, మోహినొద్దీన్, ఎల్పుల్ గంగారెడ్డి, గడ్డం స్వామి, శ్రీనివాస్‌గౌడ్, కాంతయ్య, ప్రసాద్, నర్సారెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తానూరు: మండలంలోని హిప్నెల్లి, హిప్నెల్లితండా, దౌలతాబాద్, ఖర్బాలా, జౌలా(బి), తొండాల గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పుండలిక్, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, మాధవ్‌రావ్ పటేల్, లస్మన్న, సదాశివ్ పటేల్, కైలాస్, అనిల్, సంతోష్, దత్తరాంపటేల్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్

సోన్: మండలంలోని న్యూబొప్పారం గ్రామ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ పాపాయిగారి రాంరెడ్డి బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. బుధవారం తన అనుచరులు 50 మందితో కలిసి డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నర్సారెడ్డి, నరేశ్, అమృతరాజ్, మల్లయ్య, శ్రీధర్‌రెడ్డి, మహేందర్, అబ్దుల్ అజీజ్, లింగారెడ్డి, సతీశ్, రమణ, చిన్నారెడ్డి, దాసరి రాజు తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: మండలంలోని మన్మద్, ఎడ్బూర్, పొట్‌పల్లి, పిప్రి, లోకేశ్వరం, రాయపూర్‌కాండ్లీ గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీనియర్ నాయకులు రాంచందర్ రావు, పార్టీ మండల కన్వీనర్ గడ్డం సుదర్శన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, భోజరెడ్డి, అనిల్, సాయన్న, భోజన్న, శ్రీనివాస్ ఉన్నారు.

లక్ష్మణచాంద: ఎంపీగా సుగుణను గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని వడ్యాల్, కనకాపూర్ గ్రామాల్లో ఉపాధి పని ప్రదేశాల వద్ద ప్రచారం చేశారు. మండల అధ్యక్షుడు ఒడ్నాల రాజేశ్వర్, బిట్లింగ్ నారాయణ, అట్ల రవీందర్‌రెడ్డి, ఈటెల శ్రీనివాస్, నరేశ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతుగా బుధవారం పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. షబ్బీర్‌పాషా, కడార్ల గంగనర్సయ్య, మడిగెల గంగాధర్, షౌకత్‌పాషా, చింతపండు రవి, మీర్జాబేగ్ తదితరులు పాల్గొన్నారు.

కడెం: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా ఆత్రం సుగుణను గెలిపించాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మల్లేశ్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని లింగాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు శంకర్, భూషన్, రాజన్న, రాజేశ్వర్, మల్లేశ్, జలజ, గంగాధర్, సత్యంచారి తదితరులున్నారు.

పెంబి మండలాన్ని అభివృద్ధి చేయాలి

- అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్


కేంద్రం పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

పెంబి: నీతి అయోగ్‌కు ఎంపికైన పెంబి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్ అన్నారు. బుధవారం పెంబి ఎంపీడీవో కార్యాలయంలో పలు శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి శాఖ నిర్దేశించిన లక్ష్యం చేరుకోవాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో పీహెచ్‌సీని, అదనపు పడక గదుల నిర్మాణాలను పరిశీలించారు. వేణునగర్‌లోని ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రాన్ని.. జీపీ నర్సరీని పరిశీలించారు. ఎంపీడీవో రమాకాంత్, ఎంపీవో రత్నాకర్‌రావు, ఏఈ రవి, భగీరథ ఏఈఈ విష్ణు, పశువైద్యాధికారి విజయ్ జాదవ్, ఏపీవో గంగారెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

'పది'లో 'ఎస్ఆర్' విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న దేవిదాస్

నిర్మల్: పదోతరగతి ఫలితాల్లో జిల్లాకేంద్రంలోని ఎస్ఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మొత్తం 85మంది విద్యార్థుల్లో శ్రీనిత్య, అనన్య, వర్షిణి, ఆఫియా 10జీపీఏ సాధించినట్లు విద్యాసంస్థల జోనల్ ఇన్‌చార్జి బోనగిరి దేవిదాస్ తెలిపారు. ఏడుగురికి 9.8 జీపీఏ, 11మందికి 9.7జీపీఏ వచ్చినట్లు పేర్కొన్నారు. వందశాతం ఉత్తీర్ణతతో పాటు 65శాతానికి పైగా విద్యార్థులు 9జీపీఏ సాధించినట్లు వివరించారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఆర్ డీజీ స్కూల్, ఎస్ఆర్ ప్రైమ్‌స్కూల్ డైరెక్టర్లు సంతోష్‌రెడ్డి, డీజీఎం గోవర్ధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం


డబుల్‌బెడ్‌రూం కాలనీలో ప్రచారం చేస్తున్న జాన్సన్‌నాయక్

ఖానాపూర్: ప్రజాసమస్యలపై చిత్తశుద్ధిలేని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పి బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును ఎంపీగా గెలిపించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని డబుల్‌బెడ్‌రూం కాలనీలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు నారాయణరావు, అబ్దుల్ ఖలీల్, టి.రాజగంగన్న, గౌరీకర్ రాజు, కొక్కుల ప్రదీప్, సుమన్, సుమిత్, కళావతి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: ఆదిలాబాద్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్ర సక్కును గెలిపించాలని జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భుజంగ్‌రావు, భీంరావు, గడ్డం శ్రీనివాస్, ముత్తన్న, దిగంబర్, ప్రశాంత్, గంగాధర్, అనిల్, కదారి రాజు, సాయారెడ్డి, ప్రవీణ్‌రావు ఉన్నారు.

దేశంలో సుస్థిర పాలనే బీజేపీ లక్ష్యం

- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి


నిర్మల్‌లో పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

సారంగపూర్: సుస్థిర పాలన, దేశ ప్రజలకు పరిపూర్ణ రక్షణ కల్పించడమే బీజేపీ ధ్యేయమని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం సారంగపూర్ మండలంలోని ధని, ఆలూరు గ్రామాల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి నగేశ్ తరఫున ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు రుణాలు అందించి వారి ఆర్థిక పరిస్థితిని బీజేపీ మెరుగుపరిచిందని పేర్కొన్నారు. కమలం గుర్తుకు ఓటేసి నగేశ్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ శోభా సత్యనారాయణగౌడ్, బీజేపీ మండలాధ్యక్షుడు విలాస్, రాంశంకర్‌రెడ్డి, సాహెబ్‌రావు, ఈర్ల చిన్నయ్య, తోట భోజన్న, గోనుగొప్పుల రవి, చాణక్య, తిరుమలచారి, బడి పోతన్న, చిన్నయ్య, విజయ్, ఎల్లన్న తదితరులు ఉన్నారు.

బీజేపీలో చేరిన తాజా మాజీ సర్పంచ్

సారంగపూర్ మండలంలోని నాగాపూర్ తండా తాజా మాజీ సర్పంచ్ సురేశ్, పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు బుధవారం బీజేపీలో చేరారు. నిర్మల్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

యువకుల చేరిక

నిర్మల్: జిల్లాకేంద్రంలోని బంగల్‌పేట్, బోయవాడకు చెందిన బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరారు. బుధవారం బీజేఎల్పీనేత మహేశ్వర్‌రెడ్డి.. తన నివాసంలో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీనియర్ నాయకుడు సుంకరి ఆనంద్‌తోపాటు ఐదో వార్డుకు చెందిన 30మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి, కాషాయ కండువా కప్పుకున్నారు. పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణగౌడ్, సాధు రామ్‌రెడ్డి, కౌన్సిలర్లు బిట్లింగ్ నవీన్, ఆడుముల్ల పద్మాకర్, ఎడిపెల్లి నరేందర్, నాయకులు సుంకరి సాయి, పాతర్ల గణేశ్, రామన్న, గండేశ్వర్, శ్రీధర్, అడెల్లు, గంగాధర్, పోశెట్టి, ధనుంజయ్, భీమేశ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

కుంటాల: కుంటాల శ్రీరాం కాలనీకి చెందిన నవనీత-సాయినాథ్ దంపతుల కూతురు రుచిత పదో తరగతి ఫలితాల్లో 9.7జీపీఏ సాధించింది. సీఈవో పరీక్షలో ఉత్తీర్ణురాలై హనుమకొండలో సీటు సంపాదించింది. బుధవారం కాలనీ వాసులు ఆమెను ఘనంగా సన్మానించారు.